25.11.1994 శుక్రవారం, 22 పేజీలు, సంపుటి : 66. సంచిక : 46. విడిప్రతి : రు. 2.00 లు

Phone : 27354. Regd No. HNL. 18

# జమీన్ రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు

జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

శుభాకాంక్షలు

నల్లగుడ్డు మార్పిడి, చికిత్స ఆపరేషన్లలో లండన్‌లోని ప్రసిద్ధ వైద్యశాలల్లో అత్యుత్తమ శిక్షణ పొంది తిరిగి స్వదేశానికి విచ్చేసిన ప్రముఖ కంటి వైద్యులు

డాక్టర్ బి. శివప్రతాప రెడ్డి గారికి

హృదయపూర్వక శుభాకాంక్షలు

Rtn. P.H.F. D.C. హరిబాబు, నెల్లూరు.

### తెలంగాణాలో కొద్ది భాగం తప్ప తతిమా అన్ని చోట్లా వీరవిహారం చేస్తున్నదా?


# తెలుగు ముప్పు ఏముంచుకొస్తూంది!


ఉత్తరాంధ్రలో తెలుగుదేశం హోరు, తెలంగాణాలో కాంగ్రెస్ జోరు, కోస్తాలో ఫైట్, రాయలసీమలో బైట్ - ఇదే నేటి ఎన్నికల ట్రెండ్. మొదటి విడత పోలింగ్ మరో వారం రోజులుండగా నియోజకవర్గాల్లో ఎన్నికల వేడి బాగా పుంజుకున్నది. ప్రధాన పార్టీల తరఫున అగ్రనాయకులందరూ నడుం బిగించి ప్రచార రంగంలో దిగారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రధాని పి.వి. నరసింహారావు, ముఖ్యమంత్రి కోట్ల విజయ భాస్కరరెడ్డి ప్రచార సారథ్యాన్ని నిర్వహిస్తున్నారు. తెలుగుదేశం తరఫున ఎన్టీఆర్, ఆయన భార్య లక్ష్మీపార్వతి తోపాటు అల్లుళ్ళు, సినిమా నటీనటులు ప్రచార భారాన్ని మోస్తున్నారు. బిజెపి, బహుజన సమాజ్, సమాజ్‌వాది జనతా, జనతాదళ్ తదితర పార్టీల అగ్రనాయకులు కూడా ప్రచారాన్ని నిర్వహిస్తున్నప్పటికీ ఆ పార్టీల 'బలహీనత' కారణంగా వారి ప్రచారం మొక్కుబడిగానే వుంటోంది. ప్రచార సరళిని బట్టిచూస్తే ఎన్టీఆర్ దంపతులకు లభిస్తున్న ఆదరణ గణనీయంగా వుంటోంది. అయితే గతంలో మాదిరిగా ఎన్టీఆర్ రథాన్ని చుట్టుముట్టే ఉత్సాహం మాత్రం అంతగా కనిపించడం లేదు. ప్రస్తుత పర్యటనలో 'అన్న' కంటే లక్ష్మీపార్వతిని చూడాలని వచ్చే వారి సంఖ్య ఎక్కువగా వుంటోంది. ఎన్టీఆర్ కూడా దీన్ని గ్రహించే లక్ష్మీపార్వతిని వెంటేసుకొని తిరుగుతున్నారు. అయితే ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు సభలకు కూడా పెద్ద సంఖ్యలో జనం హాజరవుతున్నారు. సాధారణంగా చప్పగా వుండే పి.వి ఉపన్యాసాలు ఈమారు వేడి పుట్టిస్తున్నాయి. ముఖ్యంగా పార్టీలో తిరుగుబాటు అభ్యర్థుల్ని గురించి పి.వి. చేసిన హెచ్చరికతో ఆయన తెగింపు ధోరణికి వచ్చేశారా అన్పిస్తోంది. పి.వి. ప్రకటన వెలువడిన మరుసటి రోజునే 'తిరుగుబాటు' అభ్యర్థుల్ని ఆరేళ్లపాటు పార్టీనుంచి సస్పెండ్ చేశారు. తెలుగుదేశం అధినేత కూడా కాంగ్రెస్ మార్గాన్ని అనుసరించి 15 మంది రెబెల్స్‌ను పార్టీనుంచి బహిష్కరించారు.

> **కాంగ్రెస్ నాయకుల వెన్నుపోట్లు, తిరుగుబాట్ల ఫలితంగా రాష్ట్రంలో తెలుగుదేశం విజయఢంకా మ్రోగించే సూచనలు కన్పడుతున్నాయి; ఎన్టీఆర్‌కు మళ్లీ యోగం పట్టినట్లేవుంది**

అటు కాంగ్రెస్‌లోను, ఇటు తెలుగుదేశంలోను మొత్తం 40 మందిదాకా బలమైన తిరుగుబాటు అభ్యర్థులు రంగంలో వుండటం వల్ల ఈ నలభై స్థానాల్లో ఫలితాలు తారుమారు కావటం ఖాయంగా కన్పిస్తోంది. జిల్లాలవారీగా చూస్తే శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో తెలుగుదేశం పార్టీ మొగ్గు స్పష్టంగా కన్పిస్తోంది. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ద్రోణంరాజు, గుడివాడ గుర్నాధరావు వర్గాల కీచులాటల్లో సీట్లు తారుమారు కావటం కాంగ్రెస్‌కు అదనపు దెబ్బగా పరిణమించింది. తెలుగుదేశంకు 1983 నుంచి కూడా ఉత్తరాంధ్ర జిల్లాలు బలమైన కోటలా వున్నాయి. ఈమారు ఎన్టీఆర్ శ్రీకాకుళం జిల్లా టెక్కలి నుంచి పోటీ చేస్తుండటంతో ఈ ప్రాంతం తెలుగుదేశం అభ్యర్థుల్లో ఆత్మవిశ్వాసం బాగా పెరిగింది. కాపు కులస్తులు గణనీయంగా వున్న తూర్పు గోదావరి జిల్లాపై కాంగ్రెస్ బాగా ఆశలు పెట్టుకున్నది. కాపుల్ని బి.సిల్లో చేర్చుతూ ముఖ్యమంత్రి జీవో జారీ చేసిన ప్రభావం ఈ ఎన్నికల్లో వుంటుందని కాంగ్రెస్ పార్టీ నమ్ముతోంది. అయితే కాపుల్ని బి.సి.ల్లో చేర్చడం ఈ జిల్లాలోని బి.సి.లకు సుతరామూ ఇష్టం లేదు. ఈ కారణంగా ఈ ఎన్నికల్లో బి.సి.లంతా 'దేశం' పక్షాన చేరే అవకాశాలున్నాయి. కాపు నాయకుడు ముద్రగడ పద్మనాభంకు కూడా తన నియోజక వర్గంలో బి.సి.ల నుంచి గట్టి ప్రతిఘటన ఎదురు కావడమే దీనికి నిదర్శనం. ఈ జిల్లాలో ఖచ్చితంగా గెలిచే రాజమండ్రి స్థానంలో సిట్టింగ్ ఎమ్మెల్యే ఎసివై రెడ్డిని కాదని స్థానబలం లేని అనామకుడు అరుణ్‌కుమార్‌కు టిక్కెట్టు ఇచ్చి కాంగ్రెస్ పెద్ద తప్పు చేసింది. దీని ప్రభావం పరిసర నియోజక వర్గాలపై పడుతోంది. అత్యధిక నియోజక వర్గాలున్న ఈ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎదురీత, తెలుగుదేశంకు ప్లస్ పాయింట్‌గా మారింది. కాగా పశ్చిమ గోదావరి జిల్లాలో కూడా గెలిచే స్థానాల్లో అభ్యర్థుల్ని తారుమారు చేసి కాంగ్రెస్ మరో తప్పు చేసింది. కృష్ణా జిల్లాలో 'దేశం' తప్పటడుగులు కాంగ్రెస్‌కు లాభంగా మారనున్నాయి. ఈ జిల్లాలో ప్రతి నియోజక వర్గం కూడా నువ్వా? నేనా అన్నట్లున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ పరిస్థితి కొంత ఆశాజనకంగా వుంది. గుంటూరు జిల్లాలో కూడా దాదాపు ఇదే పరిస్థితి. ప్రకాశం జిల్లాలో మాత్రం కాంగ్రెస్ పార్టీ పరిస్థితి మెరుగ్గా వుంది. ఈ జిల్లాలో చివరి క్షణంలో కాంగ్రెస్ నుంచి 'దేశం'లో చేరిన గరటయ్య, హనుమంతరావు, బ్రహ్మారెడ్డికి టిక్కెట్లు లభించగా ఇందులో గరటయ్యకు, గొట్టిపాటి హనుమంతరావుకు సైకిల్ గుర్తులు లభించలేదు. కందుకూరు నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి కాంగ్రెస్ రెబెల్ కావటం

కొరవ 19 పేజీలో




SVS COMPLEX NEAR MADRAS BUS STAND, ACHARI STREET, NELLORE -3

# ఉదయగిరి తలరాత మారుద్దాం-
# ప్రగతి ఉషోదయానికి హారతి పడదాం-
# రండి, చేయూతనివ్వండి 'చేతి'ని పైకెత్తండి!

ఆకాశపు దారులంట
హడావుడిగా వెళ్లిపోయే
హేళనగా నవ్విపోయే
వెక్కిరించి జారిపోయే
నల్లటి వాన మబ్బును
జుట్టుపట్టి క్రిందకు లాగి
ఆఖరి నీటి చుక్కనూ పిండి
వెలిగొండ
రిజర్వాయర్ నింపే
చల్లటి రోజు
మంచి రోజు
వూరకే రారమ్మంటే



వస్తుందా?
అడవి మానుల నీడన
విచ్చు తుప్పల సందున
చెత్తా చెదారం మాటున
ఒదుగుకొని, దాగుకొని
వందలేళ్ల నుంచి
వృధాగా పండిపోతున్న
అడవి కాచిన వెన్నెల
చందంగా మిగులుతున్న
ఎన్నో వనమూలికలు
ఆయుర్వేద మొలకలు
జనం ప్రాణం పోయను
రారమ్మని పిలిస్తే
వనం వీడి వస్తాయా?
వూపిరి నిల్పే మందును
ఇముడ్చుకున్న వ్రేళ్లయితే
వాటికున్నాయి కాని,
వాటంతటవిగా రావడానికి
కాళ్ళెక్కడివి పాపం?
రాయలకాలం నాటి
రహదారులు

వాన చినుకూ రాలను
సిగ్గిల్లే చెరువులు
ఎడ్లబండ్లకూ ఏడ్పు
తెప్పించే మట్టి రోడ్లు
అరు నిలువులు త్రవ్వినా
నీటి వూట
కన్పించని బావులు
నింగికేసి
నిక్కి నిక్కి చూసినా
నేల పై చినుకు పడక
ఎండే మెట్ట పైర్లు,
కడుపు చేత పట్టుకొని
కడుపు నింపే పని కోసం
తట్టాబుట్ట నెత్తిన పెట్టి
దూరతీరాలకు
కాలి నడకన
వలసవెళ్లే కూలీలు...
ఒక్క ప్రాజెక్టు లేదు,
ఒక్క పరిశ్రమ రాదు,
ఒక సంస్థ నెలకొనదు,
బక్కచిక్కిన
బడుగు జీవులలో
భవిష్యత్ పై
ఆశాలేశం మిగలదు.
ఎన్నని చెప్పాలి
ఎంతెంత చెప్పాలి



ఉదయగిరి
వెతలు, కథలు...
వట్టొట్టి మాటలతో
మొసలి కన్నీళ్లతో
మాయవేషాలతో
మోసపు వాగ్దానాలతో

ఈ బాధలు తీరవు;
ఈ కాటకాలు తొలగవు;
ఈ కరువు తప్పుకోదు;
ఈ దరిద్రం తరగదు;
ఉదయగిరి
తలరాత మారదు!
గట్టిగా పనిచేసే,
పట్టుపట్టి సాధించే
పంతం పూని నెరవేర్చే
దీక్షబట్టి పోరాడే
నిజమైన
ప్రజాప్రతినిధి
మనకున్నప్పుడే
వాన మబ్బు నిల్చి
వెలిగొండ చెరువు
నింపి పోతుంది;



## రాయలకాలం నాటి రహదారులు-
## వాన చినుకూ సిగ్గిల్లే ఎండిన చెరువులు-
## ఎంత కాలం... ఇంకెంత కాలం...!

తెలుగుగంగ కాల్వ
నీళ్లతో మెట్టలు
మాగాణులౌతాయి;
వన మూలికలు
ఆయుర్వేద ఆస్పత్రుల్లో
వూపిరి పోస్తాయి;
గండిపాళెం
ప్రాజెక్టు నీళ్లతో
పొలాలు తడుస్తాయి;
చక్కెర ఫ్యాక్టరీ
పొగ గొట్టాలు
నింగి తాకుతాయి;
బడుల్లో చదువులు,
ఆస్పత్రుల్లో మందులు,
కొళాయిల్లో నీళ్లు,
గుడిసెల బదులు
పక్కా ఇళ్లు

సమకూరుతాయి;
ఇన్ని కార్యక్రమాలు
ఇన్ని పథకాలు



ఇన్ని ప్రయోజనాలు
ఇన్ని మేలుచేసే పనులు
సాధించే చాతుర్యం
పోరాడే సాహసం
నెరవేర్చు నైపుణ్యం
తెచ్చిపెట్టే తెగువ

వున్నవి ఒక్కరికే;
ఆ ఒక్కరు
మాదాల జానకిరాం!
కాంగ్రెస్ అభ్యర్థిగా
మీ ముందుకు వస్తున్న
మీ అండ అర్థిస్తున్న
జానకిరాంకు
ఓట్లేద్దాం
ఉదయగిరి
తలరాత మారుద్దాం!
ప్రగతి ఉషోదయానికి
స్వాగతం పల్కుదాం;
రండి, రారండి !
చేయూత నివ్వండి!
'చేతి'ని పైకెత్తండి!


-ఎం.వి.నారాయణరెడ్డి

## ఆకాశపు దారులంట హడావుడిగా వెళిపోయే వానమబ్బులు
## నిల్చి వెలిగొండలో నీళ్లు క్రుమ్మరించే రోజు వూరకే వస్తుందా?

# ఫ్యూడల్ శక్తులు ఒకటై విరుచుక పడుతుంటే మనమంతా ఏకమై ఎదిరించలేమా? సామాన్యుడి శక్తేమిటో నిరూపించలేమా?

గూడూరు ఓటర్లను
మరీ మరీ కోరుతున్నాం
మళ్లీ మళ్లీ ప్రార్థిస్తున్నాం
చేతులెత్తి అర్థిస్తున్నాం
ముంచుకొస్తున్న
ప్రమాదాన్ని

ఒకటౌతున్నారు
నేదృగాడికి కూడా
మగబిడ్డ
పాలేరు కొడుకుకూ
పై చదువులా అన్నట్లు
విరుచుకు పడ్తున్నాయి;



పని గట్టుండని
వేడుకొంటున్నాం!
చిన్నది కాదు
చితకది కాదు
ఆ ప్రమాదం !
మన బ్రతుకులను
మలుపు త్రిప్పే



మన భవిష్యత్‌ను
శాసించే
రాజకీయ ప్రమాదం!
ఫ్యూడల్ శక్తులన్నీ
ఏకమౌతున్నాయి;
పెత్తందార్లందరూ

కోరలు చాపుతున్నాయి!
తమ అడుగులకు
మడుగు లొత్తని వారిని
తమ మోచేతి నీళ్లు
పాయసంలా త్రాగని
తమ డబ్బుకు
అమ్ముడుబోని
వాళ్లెవరూ
ప్రజా జీవితంలో
వుండడానికే లేదని,
పదవులేవీ
పొందడానికి లేదని
పంతం పట్టి
దాడి చేస్తున్నాయి.
ఆ కుత్సిత బుద్ధి లేకుంటే
ఆ కుట్ర పన్నకుంటే
ఆ కుళ్లు నిజం కాకుంటే
ఆ కార్పణ్యం
వహించకుంటే
ఆ కక్ష బూనకుంటే
పట్టా ప్రకాశరావుపై

పాశు పతాస్త్రం
ప్రయోగిస్తారా?
కాంగ్రెస్ పార్టీపై



కత్తులు విసుర్తారా?
ఫ్యూడల్ శక్తులు

అడుగంటి పోతాయి.
ఇప్పుడు కావలసింది
వర్గ మెవరిది
పార్టీ ఏదన్నది
కానే కాదు;
పెత్తందార్లంతా ఒకటై
మనకు కీడు చేసేటప్పుడు
మనమంతా ఏకమై
ఎదిరించలేమా?
సామాన్యుడి శక్తేమిటో
చూపించలేమా
అన్న వాస్తవం!
పేదవాడికి
పదవి పొందే

ఆనందించేవాడు కాడు!
అందుకే మళ్లీ



అడుగుతున్నాం
చేతి గుర్తుకు ఓటు!

## పార్టీలు, వర్గాలు కాదిప్పుడు చూడాల్సింది- రాక్షస రాజుల నుంచి ఎదురయ్యే ప్రమాదాన్ని!

గిరాటేసినంత మాత్రాన
పేదవాడికి

పుట్టు గతులుండవని
నిరూపణైతే
రాజుల కాలంనాటి
రాక్షస రాజ్యం
రాక్షసుల వంటి



రాజుల జులుం
రాజకీయ రంగాన్ని
పీడిస్తాయి, బాధిస్తాయి.
నగటు పౌరుడి
సామాన్య మానవుడి
ఆశలు, అవసరాలు

అర్హత వుందని
ప్రపంచానికి

చాటుదాం రండి!
కాంగ్రెస్ అభ్యర్థి
పట్టా ప్రకాశరావును
గెల్పించుదాం రండి!
పెద్ద పెద్దవాళ్లకు
గుణపాఠాలు
నేర్పుదాం రండి!
పట్టా ప్రకాశరావు
సామాన్యుడు,
నిజాయితీపరుడు
నీతివంతుడు
సత్ప్రవర్తనుడు
సామాన్యులకు
చెలికాడుగా వుండేవాడు
నగటు మనిషికి
సేవ చేసేవాడు
పదవులతో ఖుషీ
చేసేవాడు కాదు
అధికారం పొంది



A. సుబ్రహ్మణ్యం.

## పేద వాడికీ పదవిలో వుండే అర్హతుందని పెత్తందార్లకు అర్థమయ్యేలా గెల్పించి చూపుదాం రండి!

# వెంకటగిరికే వన్నె తెచ్చిన నాయకుడు-
# ప్రగతి పథంలో ముందు నిలుపుతాడు!

ఆ మూల సౌధంలో
అంతఃపుర
అంతర్భాగంలో
రాణీవాసం తోడుగా
విలాసాలనుభవిస్తూ
వినోద క్రీడ లాడుతూ
పొద్దు గడిపే రాజాలు
గోడకు పట్టిన బూజాలు
ప్రజల కోసం
పని చేస్తామని
ప్రియమారా
పలుకుతుంటే
పెద్దపులి వచ్చి
జింక పిల్లల దగ్గర
తన సాత్వికత్వం
శాఖాహార ప్రియత్వం
పలువరించి నట్లుంది!
ప్రజల దగ్గరకు
ముఖం వాచిపుంటే
ఎక్కడికి వెళ్లారు?
ఎక్కడ వుండినారు?
నేదురుమల్లి జనార్దనరెడ్డి
ఎమ్మెల్యేగా గెల్చిన



తర్వాతే కదా
వెంకటగిరిలో
అభివృద్ధి అనేది
మొదలైంది!
ఐదంటే ఐదేళ్లలో
చెప్పి చేయించాడు!
ఏ వూరికెళ్లినా
ఏ గ్రామం చూసినా
కళ్లకు కట్టినట్లు
కొట్టొచ్చినట్లు
కన్పిస్తూంది ప్రగతి.
నియోజక వర్గాన్ని
మనసులో నిల్పుకొని
అదే తపస్సుగా పలవరిస్తూ
అంది వచ్చిన ప్రతి
అవకాశాన్నీ
వినియోగించి,
కంటికి కన్పించిన
ప్రతి అవసరాన్నీ
గుర్తించి, గుర్తుంచుకొని
పనిచేస్తే తప్పు
కృషి సల్పితే తప్పు
తెల్సుకోవలసిన
తరుణమిది.
ఎందరు ఎమ్మెల్యేలు
గెలవ లేదిక్కడ
రాచరికపు రోజుల్లోకి
అభివృద్ధి తెలియని
అగాధంలోకి
జారిపోతాం!



## సింహద్వారం దాటనిస్తారా?
## సింహాసనం దిగి పలకరిస్తారా?

వీరు రాగలరా?
ప్రజలనైనా తమ వద్దకు
రానిస్తారా?
సింహద్వారాలు
దాటనిస్తారా?
సింహాసనాలు దిగి
పలుకరిస్తారా?
ఎక్కడికి వెళ్లారింత కాలం
వెంకటగిరి గ్రామాలు
రోడ్లు లేక బాధపడుతుంటే
నీళ్లు లేక తల్లడిల్లుతుంటే
ఆస్పత్రులు లేకఅల్లాడుతుంటే
చెరువుల్లో తడి నిలవక
పొలాలు ఎండిపోతుంటే
కాల్వలు పూడిపోయి
నీళ్లు పారకుంటే
గుడిసెల్లో జనం
పక్కా ఇళ్ల కలలు కంటుంటే
నిరుద్యోగంతో యువత
స్థిరలేని రైతులు
గడుపుతుంటే
అభివృద్ధి అన్న పదానికి
వెంకటగిరి సమస్తం
నియోజక వర్గం
రూపురేఖలు
ఎంత మారాయి?
రాష్ట్రంలోనే
వెంకటగిరికి
వన్నె తెచ్చాడు.



సమర్థత కలిగిన
ఒక ఎమ్మెల్యే తన
నియోజక వర్గానికి
ఎంత సేవ చేయగలడో
ఎంత మంచి చేయగలడో
ఎన్నెన్ని పనులు
చేయించ గలడో
చేసి చూపించాడు;
తరాల తరబడి
నిర్లక్ష్యానికి గురైన
మన గ్రామాలను
బాగుచేయడం సాధ్యమా?
అంత ఓపిక, శ్రద్ధ
అంత దీక్ష, దక్షత
అంత పంతం, పట్టుదల
ఎవ్వరైనా పట్టించుకున్నారా
మన బాధలూ, కష్టాలు?
రాజ కుటుంబం నుంచి
ఎందరెన్ని పదవులు
అనుభవించ లేదు

## ప్రజలకు మేలు చేసేదెవరో
## మాయ మాటలు చెప్పేదెవరో
## తేల్చుకోండి! తెలుసుకోండి!

జనార్దన రెడ్డికి తప్ప
ఇంకెవరి కున్నాయి?
ఇంకెవరు చేయగలరు?
ప్రజలకు మేలు
చేసేదెవరో
మాయమాటలు
చెప్పేదెవరో
తేల్చుకోవలసిన
సమయమిది;
ఎప్పుడైనా ప్యాలస్ దాటి
ప్రజలా దగ్గరకు వచ్చారా?
సమస్యలు చూశారా?
ఎన్నికల నాలుగు రోజులు
మాయమాటలు చెప్పి
మభ్యపెట్టి
ఓట్లు దండుకపోయే
మాయల వలలో చిక్కితే
మరోకసారి మనం
తప్పు చేయకండి-
ప్రమాదం పనిగట్టుండి!
అరుదైన అవకాశం
మనకంది వచ్చింది
జనార్దన రెడ్డిని
మళ్లీ మన ప్రతినిధిగా



గెల్పించుకొనే
సువర్ణావకాశం
చేతికందింది.
చేజార్చుకోవద్దు-

కొరవ 8 పేజీలో

# కన్నీళ్ళకు కరిగితే మన కళ్ళనీళ్ళు తుడిచేదెవరు?

# మాటలతో పొద్దుపుచ్చితే బాధలు తీర్చేదెప్పుడు?

కోవూరు నియోజకవర్గం
రాష్ట్రంలోనే పేరున్న

పంట కాలువలు
ఆధునీకరించింది



మళ్లీ మళ్లీ మనం
జాలిపడి కరిగిపోతే
ఆ తర్వాత మన
కళ్లలో వచ్చే నీళ్లు
తుడిచేదెవరు?
ఎక్కడెక్కడో వుండేవారు
కోవూరుకు వలస రావడం
పదవులు సంపాదించడం
చల్లగా జారుకోనడం
ఆనవాయితీ అయింది;
ఎంతకాలం మనమిట్లా
మన ఓట్లన్నింటినీ
వృధా చేసుకుంటాం?

ఎదురు చూసే
అవస్థ పెట్టడు
ఏ పదవి లేకున్నా
ఏ ప్రాపకం లేకున్నా
పదేళ్లకు పై నుంచి
కోవూరు పల్లెల్లో
తిరుగుతున్నవాడు
చేతనైన రీతిలో
పదిమందికీ
సేవ చేసిన వాడు
ఇంకా ఎంతో చేయాలనే
ఉత్సాహం కల్గిన వాడు
దేవకుమార రెడ్డికి



# మనకిప్పుడు కావలసింది పనిచేసే ప్రతినిధి!

ప్రసిద్ధ ప్రాంతం
సారవంతమైన పొలాలు
పచ్చటి పైరు పంటలు
సిరి సంపదలు
కాంతి సౌభాగ్యతకు
నిలయమని పేరు
ఇది బయట నుంచి
చూసే వారికి కన్పించే దృశ్యం
లోపలకు తొంగి చూస్తే
ఎన్ని సమస్యలు
ఎన్ని కష్టాలు
ఎన్ని కడగండ్లు

కొన్ని గ్రామాలకు
నీరు అందించింది
పేదలకు పక్కా ఇళ్లు



ఇప్పుడైనా మేలుకోండి
ఇప్పుడైనా తెలుసుకోండి
జనానికి మాటలు చెప్పి
తప్పించుకునేదెవరో
జనంలోనే వుండి
సేవ చేసేదెవరో
కాంగ్రెస్ అభ్యర్థిగా
'హస్తం' అండగా
మనముందు నిల్చిన
చేవూరు దేవ
కుమార రెడ్డి
యువకుడు



వేరే వ్యాపకం లేదు
వేరే వ్యాపారం లేదు

పదవుల ప్రాకులాటలేదు
ప్రజలతోనే వుంటాడు
ప్రజల మేలే తలుస్తాడు
మధ్య తరగతి రైతాంగం
పేద ప్రజానీకం
యువకలోకం
ఆయనకు సన్నిహితం
అందుకే ప్రార్థిస్తున్నాం
ఒక అవకాశం ఇమ్మని
వేడుకొంటున్నాం
ఒకసారి గెల్పించమని!
-పి. సునీల్‌కుమార్ రెడ్డి

# మనమిప్పుడు కోరవలసింది మంచిచేసే సేవాజీవిని!

డెల్టా ప్రాంతమని
పేరు గొప్ప తప్ప
డ్రైన్ కాలువలు పూడిపోయి
ఎన్ని బాధలు పడ్డాము
కరెంట్ చాలీ చాలక
ఎన్ని మోటార్లు కాల్చుకున్నాం
అధ్వాన్నపు రోడ్లతో
ఎన్ని అవస్థలు పడ్డాము
జనార్ధన రెడ్డి నేతృత్వంలో
కాంగ్రెస్ ప్రభుత్వం
ఏర్పడిన తర్వాతే కదా
మురుగు కాల్వల
పూడిక తీయించి
వరదల బాధ తప్పించింది
మురుగు సమస్య తీర్చింది

కట్టించి ఇచ్చింది
పూరి గుడిసెలలో
వెలుగు నింపింది
ఇన్ని పనులు
ఇన్నిన్ని పథకాలు
అమలు చేయాలంటే
సాధించి తేవాలంటే
పనిచేసే ప్రతినిధి
మనకు వుండాలి
వట్టొట్టి మాటలతో
తియ్యటి పలుకులతో
పొద్దుపుచ్చితే
మన బాధలు తీరుతాయా!
పదే పదే వచ్చి
కన్నీళ్లు కారిస్తే

ఉరకలేసే
ఉత్సాహవంతుడు
ప్రజల్లో నుంచి
వచ్చిన మనిషి
ప్రజలలోనే వుండే
ప్రజా ప్రతినిధి
పిలిస్తే పలుకుతాడు
మన ఇంటి ముందుకు
వచ్చి వాలుతాడు
చెప్పిన పనల్లా
చేసుకు వస్తాడు
రాజకీయం ఆయన
వృత్తి కానేకాదు
ఎమ్మెల్యే దర్శనం కోసం
రోజులు తరబడి

జనార్ధన రెడ్డి 6 పేజీ కొరవ

వదులుకోవద్దు!
అందరూ కలసిరండి,
జనార్ధన రెడ్డిని
బలపరచండి,
చేతి గుర్తుకు
ఓటేయండి,
చరిత్ర కల్గిన
వెంకటగిరిలో
చరిత్ర సృష్టించండి.
రాష్ట్రంలో కెల్లా
వెంకటగిరి
ఆదర్శప్రాయమని
చాటి చెప్పండి!

ఇందిరమ్మ నిర్దేశించిన
ప్రగతి మార్గంలో
రాజీవ్ ఆదేశించిన
ఆశయాల సాధనలో
పేదల మేలే ధ్యేయంగా
పల్లెల బాగే ఆశయంగా
పరిశ్రమించే
పరితపించే
జనార్ధన రెడ్డిని
గెల్పించుకోవడం
మన ధర్మం.
మన అవసరం.
- ఆర్.వి.సుబ్బారెడ్డి

# డబ్బిచ్చి టిక్కెట్ కొని తెచ్చుకున్నవారు ప్రజలకు సేవ చేస్తారా? ప్రజాధనం స్వాహా చేస్తారా?

కావలి నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ కలికి యానాది రెడ్డి గారి గురించి ఇప్పుడు కొత్తగా చెప్పవలసిందేమీ లేదు. నియోజక వర్గంలో ఆయనకు తెలియని గ్రామం లేదు. తెలియని మనిషి

ఎవ్వర్నీ మానీ భయపడడు
ఎవ్వరికీ తలవంచడు. ఎవ్వర్నీ
అగౌరవ పరచడు
సామాన్యుడొచ్చినా,
సంపన్నుడొచ్చినా
ఒకే తీరు,

కట్టించేందుకు కృషి చేసింది యానాది రెడ్డి గారే కావలి చెరువును ఇప్పుడు సోమశిల నీళ్లు కళకళ లాడింప చేస్తున్నాయి.

కావలి తీర ప్రాంతాలలో ఈరోజు తారు రోడ్డులేని గ్రామం లేదు. ప్రతి గ్రామంలో పక్కా ఇళ్లు నిర్మాణం జరిగింది. ఎన్ని మంచి నీటి పథకాలు యానాదిరెడ్డి గారి కృషితో పూర్తయ్యాయో చెప్పలేము. మైనర్ ఇర్రిగేషన్ చెరువుల రిపేరులో ఎన్నివేల మంది రైతులు లాభపడ్డారో చెప్పలేము.

మునిసిపాలిటీకి మాత్రం ఎప్పుడూ నిధుల కొరత. లేకుంటే కావలి జనాభా అభివృద్ధి కళ్ళకు కట్టినట్లు కన్పడేది. ఈ సారి గెల్పిస్తే ఆ ఇబ్బంది కూడా లేకుండా నిధులు తెచ్చి టౌన్‌కు మెరుగు పరచగలడన్న నమ్మకం వుంది.

అభివృద్ధితో పాటు

అవరోధం కాదు.
అభివృద్ధికి
అడ్డంకి కాబోదు

కలికి యానాది రెడ్డి గారిని



మళ్లీ గెలిపించుకోవడం, కావలి పౌరులకు గౌరవ ప్రదం
మన ఓట్లన్నీ ఆయనకే వేద్దాం;
ఘన విజయం చేకూర్చుదాం.

మళ్లీ ధనార్జన చేస్తారు
మరింత డబ్బుపోసి
పై పదవుల కోసం
తాపత్రయపడ్తారు
ప్రజలను మాత్రం
మర్చిపోతారు
ప్రజాసమస్యలు
పట్టించుకొనే తీరిక
లేనట్లే నటిస్తారు





లేదు. సంబంధాల కొనసాగింపులో ఆయన కాయనే పోటి. ప్రజా సాన్నిహిత్యంలో ఆయనకు రారెవ్వరూ పోటి. నియోజక వర్గంలో యానాదిరెడ్డి గారి అనుబంధం విడదీయరానిది. ఎన్నేళ్లు గడిచినా అది మరింత సుదృఢమౌతున్నది తప్పు తెలిక పడడం లేదంటే

ఒకే మాట,
ఒకే మర్యాద,
ఒకే ఆదరణ

అందువల్లే యానాది రెడ్డి గారు ఇంత కాలం ప్రజలతో సజీవ సంబంధాలు నెరపుకో గల్గుతున్నారు. ఎన్ని సార్లయినా ఓట్లడుగ

## పిలిస్తే పలికే ప్రజా సేవకుడు...

జనానికి అందుబాటులో
వుండగ్గలడమే
యానాదిరెడ్డి

విశిష్టత!
అనారోగ్యం
ఈ అనుబంధానికి

డబ్బుతో పార్టీ టిక్కెట్
కొనివచ్చినవారు
జీవితాంతం ధన
సంపాదనలో మునిగినవారు
జనంతో సంబంధం
ఎరుగని వారు
జనం సమస్యలు
తెలియని వారు
గెలిస్తే ఏమి చేస్తారు?
ప్రజలిచ్చిన పదవితో

ఎప్పుడూ మనతో వుండి
మన మేలుకోరే
ప్రతినిధి కావాలంటే
యానాది రెడ్డిని
మంచి మెజారిటీతో
గెల్పించండి
డబ్బుతో టిక్కెట్లు
కొనగలరే కాని
ఓట్లు కొనలేరని
నిరూపించండి!
-ఒక కాంగ్రెస్ అభిమాని.

## పల్లెలు బాగుచేసే ప్రజానాయకుడు...

అందుకు కారణం...
ఆయన వ్యక్తిత్వం
ఆయన సౌశీల్యం
ఆయన నిజాయితీ
ఆయన నిర్భీతి
ఆయన సేవాసక్తి
జనంపై అనురక్తి



మూడు టరములు
ఎమ్మెల్యేగా గెల్చినా
నిందన్నది పడని
నిజాయితీ పరుడు
యానాదిరెడ్డి;
మంత్రిగా ఎదిగినా
మచ్చలేని సౌశీల్యం
యానాదిరెడ్డి స్వంతం

గల్గుతున్నారు.

ఈసారి గెలిస్తే, గెల్పిస్తే, చాలా చాలా అభివృద్ధి పనులు చేసి పెట్టాలనే తపన వుంది. ఆరున్నర కోట్లతో సమ్మర్ స్టోరేజి ట్యాంకు నిర్మిస్తే కావలి టౌన్ దాహం శాశ్వతంగా తీరుతుంది. నిధులు మంజూరైనాయి. పనే మొదలు కావలసి వుంది. ఇందుకోసం వంద ఎకరాల అటవీ భూమి కూడా సిద్ధం. శేషన్ ఆంక్ష లేకుంటే శంకుస్థాపన జరిగి పోయి వుండేది.

ఉదయగిరి రోడ్డు లెవల్ క్రాసింగ్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి యానాది రెడ్డిగారు సాధించుకు తెచ్చినదే. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఆగింది కాని, లేకుంటే ఈపాటికి వాహనాలు రయ్యమని వెళ్తుండేవి దానిపైన.

ఎక్కడ సోమశిల?
ఎక్కడ కావలి చెరువు?

ఎన్నో ఏళ్లుగా ఆఫీసు టేబుళ్ల క్రింద దుమ్ము కొట్టుక పోయిన ఫైళ్లను దులిపి, వెలికి తెచ్చి, అంత పొడుగు కాలువ




### ఉద్యోగావకాశములు

పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలో పని చేయుటకు స్టిచర్స్ మరియు హెల్పర్స్ కావలెను. అనుభవము, విద్య ప్రాధాన్యము కాదు. ఆసక్తి కలవారు పది రోజులలో దరఖాస్తులు పంపవలెను.

బాక్సు నం. 789
ఆంధ్రజ్యోతి, తిరుపతి

### సౌగత్ కుట్టుమిషన్ కంపెనీ

Phone: 29265

23/1313/1, G.N.T. రోడ్,
ఆర్.టి.సి. డిపో దగ్గర, నెల్లూరు
(ఏనుగ సుందరరామిరెడ్డి కళ్యాణ మంతపం ఎదురుగా)



5 సం. గ్యారంటీ

మా వద్ద అన్ని రకముల కుట్టుమిషన్‌లు మరియు ఓవర్ లాక్, అంబ్రెల్లా సరసమైన ధరలకు లభించును. అన్ని రకముల కుట్టుమిషన్‌లు రిపేరు చెయ్యబడును

# వేలెత్తి చూపే తప్పు ఏదీ చేయలేదు- శత్రువుకూ నిందించే అవకాశం ఇవ్వలేదు!

నియోజకవర్గం
కాంగ్రెస్ అభ్యర్థి
ఇందిరమ్మ అభిమాని
రాజీవ్ అనుచరుడు
పేదల హితుడు




ప్రజలకు ప్రియతముడు
డాక్టర్ బి సుందర
రామరెడ్డి గారు!
ఇరవయ్యేళ్ల నుంచి
ప్రజా జీవితంలో వున్నా
ఎవరూ వేలెత్తి
చూపే తప్పెప్పుడూ
చేయలేదాయన
శత్రువైనా
ప్రతిపక్షుడైనా



నిందవేసే
అవకాశం
కల్పించలేదాయన
డాక్టర్ గారి వైద్య సేవ
ఎంత ఘనతరమైనదో

కాలువల త్రవ్వకంలో
వృధాగా పెన్నలో కలిసే
బగ్గేటి నీటిని
పొలాలకు పారించడంలో
డాక్టర్ గారి కృషి
అనుపమానం
అద్వితీయం
నియోజకవర్గంలోని
ప్రత్యంగుళం నేల
సారవంతం కావాలని
నీటి కరువు తీరాలని
కలలు కని, కృషి సల్పి
సాధించే నిస్వార్థ



## ప్రతి ఇంటా కరెంట్ దీపం వెలిగించాలి- ప్రతి గుడిశె పక్కా ఇల్లుగా మారాలి!

ప్రజాసేవకుడు.
192 పల్లెలలో
దాహమన్న మాట
విన్పడకూడదని
ఢిల్లీ వరకు వెళ్లి
అధికారులను ఒప్పించి
అధినేతలను మెప్పించి
రాజీవ్ మిషన్
మంచినీళ్ల పథకం
సాధించి తెచ్చి
ఆరున్నర కోట్లు
ఆత్మకూరుకు
తరలించుక వచ్చిన
అపరభగీరథుడు
డాక్టర్ గారి యత్నాలు
ఫలింపుకు వస్తే
ఆత్మకూరులోని

ప్రతి చేనులోనూ
కరెంట్ మోటారు
పని చేయాలని
ప్రతి పేదవాడి గుడిసె
పక్కా ఇల్లుగా మారాలని



పథకాలు రచించి
ప్రయత్నాలు చేసి
పట్టుదలతో కృషి చేసి
సాధించుక వచ్చే
సంకల్పంలో వున్నారు
డాక్టర్ గారు

ఆత్మకూరు టౌన్‌లో
80 పడకల
ఆస్పత్రి నెలకొన్నది
ఎస్‌టిడి టెలిఫోన్
సౌకర్యం వచ్చింది
ఇర్రిగేషన్ పనులకు
కోట్లాది రూపాయలు
తరలి వచ్చాయి
సోమశిల ప్రాజెక్ట్
అనుబంధంగా
విద్యుత్ ప్రాజెక్ట్
నిర్మించే యత్నం
చేస్తున్నారు
హై స్కూళ్లు, ఎలిమెంటరీ
పాఠశాలలు
ఎన్నింటినో నెలకొల్పారు
ఐదువేల మంది

ఇంకెన్నో పనులు సాధించాలని
ఇంకెంతో అభివృద్ధి
జరిపించాలని
తపన పడుతున్నారు
తపిస్తున్నవాడు
అందుకే
ఆయనకు మరొకసారి
ఓటేయమని
అడుగుతున్నాం
మళ్లీ గెల్పించమని
కోరుతున్నాం
ప్రజా ప్రతినిధికి
కొలమానం
ప్రజాసేవ అయితే
ప్రజాసేవకు
ప్రజల చిహ్నం
నిస్వార్థ కృషే అయితే
డాక్టర్ గారిని మించిన
ప్రజాప్రతినిధి
మనకు లభించరు
డాక్టర్ గారిని మించిన
నిస్వార్థ సేవకుడు
ఎక్కడా కన్పించడు
ఇందిరమ్మ విలువుతో

రాజకీయాల్లోకి వచ్చి
రాజీవ్ ప్రోత్సాహంతో
సేవాకార్యక్రమాలు చేపట్టి
పివి విలువుతో
ప్రగతికి ప్రతినబూని
పనిచేస్తున్న
సుందరామరెడ్డి గారిని
మళ్లీ గెల్పించుకుందాం
హస్తవాసి కల్గిన
డాక్టర్ గారిపేరు

## ప్రాణంపోసే హస్తవాసి ఆయనది - పేదలకు ప్రాణమైన హస్తం గుర్తు ఆయనదే!

డాక్టర్ గారి ప్రజాసేవా
అంతే వినుతికెక్కింది
ఆత్మకూరు పల్లెలకు
ఆయన అపర
భగీరథుడు
సోమశిలప్రాజెక్టు
రూపకల్పనలో
కుడి, ఎడమల

ప్రతి గ్రామం
సస్యశ్యామలమౌతుంది
ఆత్మకూరులోని
ప్రతి పల్లెటూరూ
రక్షిత మంచినీళ్లు
కడుపారా త్రాగుతుంది
ప్రతి ఇంటా కరెంట్
దీపం వెలగాలని

ఆయన హయాంలో
పొగాకు రైతులకు
నిల్వ గోడౌన్
నిర్మాణమైంది!
ఎన్నో చెరువులకు
గండ్లు పూడ్చి
నీళ్లు నింపుకునే
పరిస్థితి వచ్చింది

పేదలకు పక్కా ఇళ్లు
కట్టించి ఇచ్చారు
ఇంత చేసినా
సుందరరామరెడ్డిలో
అలుపు రాలేదు
ఆయాసపడడం లేదు
విసుగు చెందడం లేదు
ఇంకా ఎంతో చేయాలని

జగద్వి ఖ్యాతం;
పేదలకు ప్రాణమైన
హస్తం గుర్తు

ఆయన స్వంతం
దానికే ఓటేయండి

-ఎస్. వెంకటరెడ్డి

# పేదలకు సేవ చేయడమే పాపమా?

# పెద్ద వాళ్ల కొలువు వద్దనడం నేరమా?

జనమున్న చోట
తానుంటాడు.
తానున్న చోట
జనాన్నుంచుతాడు
నిజంగా
జనం మనిషి సివి
జనం మేలుకోసే
తరించాలనుకొనే జీవి
ప్రజలతో ఇంత
మమేకంగా మెలగి
తాదాత్మ్యం చెంది
వారి సమస్య లెరిగి
సానుభూతితో చలించే
సామాన్యుల
సేవకుడు సివి.
అందుకే మళ్లీ
సర్వేపల్లి ఓటర్ల
ముందుకు కాంగ్రెస్

కొందరు పెద్దవాళ్లు
పొడుగు కార్లున్నవాళ్లు
మేడల్లో నివసించేవారు

పారిపోవాలా?
ప్రజలను విడి వెళ్లాలా?
సాగను కాక సాగదు.



మనుషులను
పురుగుల్లా విదిల్చేవారు

చెల్లను కాక చెల్లదు!
సర్వేపల్లి

సివి గెలవాలి.
సామాన్యుడికి
మేలు జరగాలంటే
కాంగ్రెస్ గెలవాలి.
గడచిన ఐదేళ్లలో
ఎంతో అభివృద్ధి
చేయించుకొన్నాం
రానున్న ఐదేళ్లలో
అంతకంత అభివృద్ధి
సాధించు కొందాం!
ఓట్లకోసం
ఎందరెందరో వస్తారు-
కాని సివివలె
సేవ చేసేవారు దొరకరు;
కోట్లు కోట్లు
కుమ్మరిస్తారు -
కాని సివి వలె
సమస్యలు తెలిసిన

చనువు మనకుంటుంది.
ప్రజా ప్రతినిధుల నుంచి
అంతకంటే మించి



కావల సిందేముంది?
అందుకే మళ్లీ మళ్లీ

## సగటు రైతులకు గౌరవం మిగలాలంటే సివి గెలవాలి-
## సామాన్యుడికి మేలు జరగాలంటే కాంగ్రెస్ విజయం సాధించాలి!

అభ్యర్థిగా వస్తున్నాడు;
ఓటివ్వమని



అంత చనువుగా
అభ్యర్థిస్తున్నాడు!

సివిపై కత్తికట్టి
కాంగ్రెస్‌పై కక్షబూని
ఓడించేస్తామని
వీరంగాలాడుతున్నారు.
సివి చేసిన పాపమేమిటి -
పేదలకు సేవ చేయడమా?
సివి చేసిన నేరమేమిటి-
పెద్దిళ్లలో కొలువు
కొలవననడమా ?
ఎవరో కొందరు
వద్దంటేనే
ప్రజా సేవకుడు

సమగ్రాభివృద్ధికి
సివిని గెల్పించాలి.
దేశం సమగ్రతకు



కాంగ్రెస్‌ను గెల్పించాలి.
సగటు రైతు
గౌరవం మిగలాలంటే

వారు లభించరు!
ఆయనింటి
తలుపులు మనకోసం
ఎప్పుడూ తెరిచే వుంటాయి
ఆయన సమయమంతా
మన సేవకోసమే
వెచ్చించే వీలుంటుంది.
ఆయన పలుకుబడి
గ్రామాల ప్రగతికోసం
వాడేందుకు
సిద్ధంగా వుంటుంది.
మన కవసరం బడితే
మన వాకిటకు పిల్చి
పని కానించే

చెప్తున్నాం
సివిని గెల్పించమని;



మరీ మరీ కోరుతున్నాం
చేతి గుర్తుకు
ఓటేయమని!

**V. శ్రీనివాసులురెడ్డి.**


* రాపూరు నియోజకవర్గ ఓటరు దేవుళ్ళకు మనవి *

నేను మీ వాడిని - మీ రాజాను - మీ ప్రతినిధిని. పడవ గుర్తుపై ఓటెయ్యండి - ప్రజాస్వామ్యాన్ని కాపాడండి. మీ కోరదగు "రాజా గెలుపు - రాపూరుకు మలుపు"






[illegible]

- గుంటమడుగు సుబ్బరామరాజా
ఇండిపెండెంట్ అభ్యర్థి
128 రాపూరు అసెంబ్లీ నియోజకవర్గం


### అల్లూరుకు కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఏం చేశారు?
### స్వతంత్రునిగా నేను పనిచేసి చూపిస్తా!



1982 డిసెంబరు నెలలో అల్లూరు తాలూకా కోసం ప్రాణాలను పణంగా పెట్టి ఆమరణ దీక్ష చేసిన మీ తాలూకా కిష్టయ్యను. ఇప్పటి వరకు నియోజక వర్గంలో మూడుసార్లు గెలిచిన కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఏం చేశారు? కుంటి సాకులు-కాకమ్మ కబుర్లతో కాలం వెళ్లబుచ్చారు. నా నీతి నిజాయితీ మీకు తెలుసు; స్వతంత్రునిగా 'పడవ' గుర్తుపై పోటీచేస్తున్న నన్ను గెలిపించండి. నియోజక వర్గంలోని ప్రధాన సమస్యలన్నీ నిస్వార్థంగా పరిష్కరిస్తా.. నిత్యం మీ మనిషిగా మసలే;;

నల్లగట్ల రామకృష్ణారెడ్డి.
(ఇండిపెండెంట్ అభ్యర్థి అల్లూరు నియోజక వర్గం)

# చిరుజీవితాలలో క్రాంతి కిరణం వెలగాలా?
# సారాయితో బ్రతుకు చిందరవందర కావాలా?

సూళ్లూరుపేటలో
ఊరికొక
సారా అంగడి తెరచి
వాడకొక
నాటు బట్టీ వెలిగించి

వారికి వూళ్లు తెలుసా?
వూళ్లలో జనం తెలుసా?
జనం సమస్యలు తెలుసా?
సమస్యల పరిష్కారం
తెలుసా?



సారా మనదిరో
సర్కారు మనదిరో
త్రాగండిరో
త్రాగి తూలండిరో
అని ప్రబోధించే
వ్యాపారులు
ప్రజా పీడకులు

ఎన్నికల్లో నిల్చే అర్హత
ప్రజలతో వుండేవారికి
ప్రజల మేలుకోరే వారికి,
ప్రజలకు కీడు చేయనివారికి
ప్రజల బాగోగులు
పట్టించుకొనేవారికి
మాత్రమే వుంటుంది!

అందరికీ పక్కా ఇళ్లు
దీవులు దాటను
మరపడవలు
బీడులు సాగుచేయను
కరెంట్ మోటార్లు
కావాలంటే
కోరుకొంటే
పెంచలయ్యకే
ఓటెయండి;
చేతి గుర్తుకే
ఓటేయండి;
ఇందిరమ్మ ఆశలు
నెరవేర్చే వారికే
ఓటు వేయండి;
రాజీవ్ ఆదర్శాలు
నెరవేర్చే వారికే
ఓటు వేయండి;
అంబేద్కర్ ఆదర్శం
పాటించేవారికే
ఓటు వేయండి;
ప్రజల బ్రతుకుల్లో
ప్రగతి కిరణం
వెలుగొందాలంటే
పెంచలయ్యను,
కాంగ్రెస్‌ను

సూళ్లూరుపేట
చైతన్యవంతమైన
సారవంతమైన
ప్రదేశం, ప్రాంతం.
నాగరికతకు

మరో పేరైన
మద్రాసు సరిహద్దు
నియోజక వర్గం.
ఇటువంటి చోట

ఎవరి కొంగుచాటునో
ఎవరి పంచెచెరగు నీడనో
దాగుకొని
స్వతంత్ర వ్యక్తిత్వం లేక

స్వేచ్ఛగా పనిచేయలేక
వారి కళ్లెటు తిరిగితే అటు
వారి చూపెటు సోకితే అటు
వారి వెయ్యేటు చూపితే అటు
కీలుబొమ్మ వలె తిరిగే
ప్రతినిధులుంటే



# మీ పరువు నిల్పే ప్రతినిధిని ఎన్నుకోండి-
# మీ ప్రగతికి శ్రమించే సేవకుడ్ని గెల్పించండి!

ఎన్నికల్లో మేలి
ముసుగులు ధరించి
మేక వన్నెలతో



ముందుకొస్తుంటే
మాన్తూ వూరుకోవడం
తెలిసి బోల్తా పడడం
ఎంత ప్రమాదం?
సారా సెంటర్లుగా తప్ప

ఆ అర్హతలన్నీ
వున్న వ్యక్తి
పసల పెంచలయ్య:
పేదరికంలో నుంచి
వచ్చిన నాయకుడు
పసల పెంచలయ్య
పేదల బాధ ఎరిగిన,
ప్రియతముడు
పసల పెంచలయ్య,
పేదల మేలుకోరే పార్టీ
కాంగ్రెస్ అభ్యర్థి
పసల పెంచలయ్య.
మంచిరోడ్లు
మంచినీళ్లు
కరెంట్ దీపాలు
మందులున్న ఆస్పత్రులు
పంతుళ్లుండే బడులు

గెల్పించండి!
సారా మహమ్మారితో
జీవితాలు



చిందర వందర
చేసే ప్రమాదాలు
పనిగట్టండి!
***

మనకు గౌరవమా?
సూళ్లూరుపేట జనం
పరువు నిల్పే
ప్రతినిధిని

గెల్పించుకోవడం
అవసరమా?
ఆలోచించుకోండి!

ప్రజల ప్రగతికి
శ్రమించే సేవకుడి
వంటి పెంచలయ్యను
గెల్పించండి

ఎన్.వెంకటనారాయణ

**పులివెందుల మున్సిఫ్**
**వారి కోర్టులో**

I.A.No.226/93
O.S.No.174/93

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పులివెందుల
- పిటీషనరు / వాది

బడుగు మార్క్ చనిపోయినందున
అతని వారసులు
1. బడుగు లింగమ్మ - R1
2. బడుగు జాన్ -R2
ఉరకగుంట్ల, తొండూరు మండలం
-రెస్పాండెంటు/ప్రతివాది

పై దావాలో ప్రతివాది చనిపోయినందున, అతని వారసులను ప్రతివాదులుగా చేర్చుటకుగాను, పై పిటిషనులో 2 వ రెస్పాండెంటు నోటీసుకుగాను వాయిదా 5.12.94 తేదీన వున్నది. అక్షేపణలున్న తెలుపుకొనవచ్చును.

G.ప్రభాకరశాస్త్రి, అడ్వొకేటు.

శబరిమలై స్వామి పై భక్తి పెంచే చిత్రం

# అయ్యప్ప కరుణ

చిత్రసమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

సృష్టిలోని సకల జీవరాసుల్లోకెల్లా హీనాతి హీనంగా అధమాతి అధమంగా దిగజారి మృగం కన్నా క్రూరంగా ప్రవర్తించ గలగడం మనిషి కొక్కడికే చెల్లుతుంది. పెచ్చరిల్లి పోతున్న మనిషి పెడ ధోరణికి అడ్డుకట్ట వేస్తుంది "అయ్యప్ప కరుణ" - చిత్రం. నీతిబోధలు, నైతిక విలువలు, ధర్మబద్ధమైన ఆలోచన, నిరంతర భక్తి చింతన, మృగతృష్ణను మరపించి మనిషిలో మానవత్వాన్ని సుస్థిరం చేస్తాయన్న కఠోర సత్యాన్ని నిరూపిస్తుంది ఈ చిత్రం.

శబరిగిరి వాసుడైన అయ్యప్ప స్వామి కరుణ కోసం ఆసేతు హిమాచలంలోని హిందువులే కాదు కులమత భేదాలు లేకుండా, బీదా గొప్ప తారతమ్యం విడిచి తలమీద యిరుముడి దాల్చి భక్తకోటి అయ్యప్పస్వామి నామస్మరణం చేస్తూ కలిసికట్టుగా శబరిమలై యాత్ర సాగిస్తున్నారు. కలియుగంలో ధర్మాన్ని రక్షించేందుకు అయ్యప్ప అవతరించాడు. అందుకే ఆ స్వామికి ధర్మశాస్త అన్న పేరుకూడా వుంది. అందువల్లనే సర్వ మానవుల్ని, సర్వ మతా[illegible] సమైక్యం చేస్తున్నది శబరిమలై పథం.

అయ్యప్ప స్వామి ధర్మాన్ని, సర్వ మానవ సమైక్యతను ఆదర్శంగా తీసుకొని మదన్‌మోహన్ కథ వ్రాసి దర్శకత్వం వహించి "అయ్యప్ప కరుణ" చిత్రాన్ని రూపొందించాడు. స్క్రీన్‌ప్లే, పాటలు కూడా ఆయనే వ్రాశాడు. ఈ చిత్రంలో తన బహుముఖ ప్రజ్ఞను నిరూపించుకున్నాడు. ఈ చిత్రం మదన్ మోహన్‌కు ద్వితీయ ప్రయత్న మనుకుంటాను. ప్రయత్న ఫలితం బలంగానే వుంది.

"సమతా మమతల పెన్నిధి శబరి గిరీశుని సన్నిధి"- అనే పాటతో ప్రారంభ మవుతుంది చిత్రం. ఈ పాట అక్కడక్కడా వినిపించి మానవ సంబంధాలను మనిషి ఎన్నటికీ మరువ కూడదన్న నీతిని, మతభేద మెరుగని మైత్రిని పెంచుకోవాలన్న ఆదర్శాన్ని జ్ఞప్తి చేస్తుంది. శాంతి, సహనం, సమ భావనల మీద ఆశను చిగురింప జేస్తుంది. చీకటిని ఛేదించేందుకు వెలుగు దీపం వెలిగించటమే తన కర్తవ్యంగా భావిస్తుంది. అలౌకిక ఆనందాన్ని అందిస్తుంది.

పురాణ ఇతిహాసానికి సాంఘిక ఇతివృత్తం జోడించి కథ వ్రాశాడు మదన్ మోహన్. "స్వామియే శరణం.. శరణం అయ్యప్పా.." అనే భక్తి నినాదాన్ని వేలాది భక్తుల గొంతుల్లో ప్రతిధ్వనింప జేసి ఆత్మవిశ్వాసంతో సాంఘిక ప్రయోజనాన్ని సాధించాడు.

వైదిక ధర్మం రక్తమంతా జీర్ణించుకున్న వంశంలో పుట్టాడు గౌతమ్. మమత, మానవత్వం లోగిలిలో అడుగు పెట్టాడు. అయ్యప్ప స్వామి భక్తిని హృదయంలో నిలబెట్టాడు. క్రైస్తవ వనితను భార్యగా చేపట్టాడు. తన చిన్నారి కూతురుకు అయ్యప్ప అని పేరు పెట్టాడు. కుల భ్రష్టునిగా తండ్రి ( సోమయాజులు) ఇంటినుంచి గెంటినా గౌతమ్ (శరత్‌బాబు) తన జీవితాన్ని సర్వమానవ సంక్షేమం కొరకే [illegible]ంచాడు. ఒక నేరస్తుణ్ణి అయ్యప్ప [illegible]గా మార్చి ఆశ్రయమిచ్చినందుకు పోలీస్ ఇన్‌స్పెక్టర్ గౌతమ్‌ను అరెస్టు చేస్తాడు. పిస్టల్‌తో కాలుస్తాడు. అయ్యప్ప కృపవల్ల గౌతమ్ బ్రతుకుతాడు. ఇన్‌స్పెక్టర్ రోడ్డు ప్రమాదంలో మరణిస్తాడు.

అయ్యప్ప భక్తుల పట్ల ఇన్‌స్పెక్టరు క్రూర ప్రవర్తన అందుకు ప్రతీకారంగా అతని చావు, నాస్తికులకు కనువిప్పు కలిగిస్తాయి. శబరిమలై దృశ్యాలు భక్త్యావేశంలో ముంచుతాయి. చిత్రం చివరలో పతాక సన్నివేశంలో భక్తజన సందోహం అయ్యప్ప నామస్మరణ సృష్టి సర్వాన్ని పరవశింప జేసింది.

దర్శకుడు ప్రతి సన్నివేశాన్ని పట్టుగా తీర్చిదిద్దాడు. పాటలు, తేలిక పదాలతో, బరువు భావాలతో, ఆధ్యాత్మిక చింతనతో, ఆత్మీయతా పొంతనతో, మానవతా విలువలతో ప్రయోజన కరంగా వున్నాయి. చిన్నారి ఎం.ఎం.శ్రీలేఖ మృదు మధుర సంగీతంలో పాటలు మరింత రాణించాయి. నాగూరుబాబు, చిత్ర గొంతుల్లో వినసొంపుగా వున్నాయి. మాటలూ బాగున్నాయి.

శరత్‌బాబు, సోమయాజులు, సాక్షిరంగారావు, వైష్ణవి, శివ పాత్రధారి, చిన్నారి పాప అంతా బాగా నటించారు. నెల్లూరు వర్ధమాన నటులు నవనాధరావు, చంద్రసేన ఇందులో నటించారు. వీరు చక్కని అనభవమున్న రంగస్థల కళాకారులు. ఇంకొంచెం ప్రాముఖ్యత ఇచ్చి వుంటే ఇంకా రాణించేవారు.


బలాది లేహ్యం

నరముల బలహీనత, గుండె దడ, ఆయాసము, బ్లడ్ ప్రెషరు, మొదలగు వ్యాధుల పై పనిచేయును. వీర్యశక్తి, రక్త పుష్టి, బలము ఉత్సాహమును కలిగించును. 200 గ్రాముల సీసా రూ. 40/- మా వద్ద ప్రశస్త ఆయుర్వేద ఔషధములు లభించును.

జనార్దన ఆయుర్వేద ఫార్మశీ
4/607, ఉస్మాన్‌సాహెబ్‌పేట
నెల్లూరు - 524 002.



National నిప్పో స్పెషల్




నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్‌సీల్'తో నాణ్యతకి సంబంధించిన I.S.I. చిహ్నంతో వస్తుంది. టాప్‌సీల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మట్సుషిట ఎలక్ట్రిక్ : జపాన్ వారి (నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రొడక్ట్స తయారీ దారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పని చేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది.

నిప్పో

ప్రపంచ ప్రసిద్ధి చెందిన
జపాన్‌లోని మట్సుషిటా ఎలక్ట్రిక్ వారి
సాంకేతిక విధానంతో తయారుచేయబడింది



వరుడు కావలెను

B.Com., 25సం. భరద్వాజ గోత్రం. అందమైన తుమ్మగుంట బ్రాహ్మణ యువతికి అదే శాఖకు చెందిన స్థిర ఉద్యోగం కల్గిన బ్రాహ్మణ వరుడు కావలెను.

S.V.S. Marriage Links,
22/24 Balaji Nagar,
Nellore -2

అన్ని కులముల వివాహ సంబంధములకు సంప్రదించండి.

# చైతన్యరథం పైన పార్వతితో ప్రేమ కలాపాల రోత!

1982లో తెలుగుదేశం పార్టీ పెట్టినప్పటి నుండి మొన్న జనవరి నెలలో మహిళా వదస్సు వరకు ఎప్పుడు ఎన్టీ రామారావు నెల్లూరు టౌనుకు వచ్చినా ఆయనను చూడను జనం ఎగబడేవారు. ఎన్నికల సమయాల్లో అయితే ఎన్టీఆర్ సభలు జనంతో కిటకిటలాడేవి. కాని 21 తేది వి.ఆర్. హైస్కూల్ గ్రౌండ్‌లో జరిగిన ఎన్నికల సభ జనం లేక వెలవెల బోయింది. వచ్చిన కాసింత మంది కూడా, ఎన్టీఆర్ వుపన్యాసం వినలేదు. కొంతమంది ఆయనను కొత్త గెటప్‌లో చూడను కాలోలు టోపి పెట్టుకోమంటే ; మరికొందరు లక్ష్మీపార్వతిని మాట్లాడించమన్నారు. తరచూ తడబడదంతో ఆయన వుపన్యాసంలో ఉత్రేజం కొరవడింది. అందువల్ల పలుమార్లు లక్ష్మీపార్వతి మాటలందించింది. తన తడబాటును కప్పిపుచ్చు కొనేందుకు 'పంతులమ్మ' శైలిని పరీక్షిస్తున్నానని ఎన్టీఆర్ సభలో సర్ది చెప్పుకొన్నారు. బహిరంగ సభలో లక్ష్మీపార్వతి తల నిమరడం, భుజం తట్టడం ; ఆమె తిరుగా ఓట్ల వేటగాడు, బొబ్బిలిపులి, కొండవీటి సింహం అని కీర్తించడం ఎబ్బెట్టుగా వుండింది. సభకు వచ్చిన జనం ఎన్టీఆర్ కళ్లకు ఆనక పోవడం వల్ల ఆయన ముఖం మాడింది. ముద్దుల భార్య మురిపెంగా తమ ముద్దుల బిడ్డను పరిచయం చేయమన్నా రమేష్‌రెడ్డి పైకి లేచి నిలబడినా అన్నగారు పట్టించుకోలేదు. జిల్లా వ్యాప్తంగా తమ పార్టీ వారితోపాటు సిపిఎం తరపున వున్న అభ్యర్థుల పేర్లు చదివి మీటింగ్ ముగించుకొని గెస్ట్ హౌసకు మళ్లారు ఎన్టీఆర్.

సమాజానికి సేవ చెయ్యడం ద్వారా ప్రజల ఋణం తీర్చుకొనేందుకు నేను రాజకీయ రంగ ప్రవేశం చేశాను. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా ప్రజలకు ఏమీ చేయలేని కాంగ్రెస్‌వాళ్లు నేడు దేశాన్ని అమ్ముతున్నారు. దేశానికి కూడుపెట్టే రైతన్న పేద, మట్టి పిసుక్కొంటూ దారిద్ర్యంలో మగ్గుతున్నారు. దేశం హయాంలో వారిని ఆదుకొనే వరకూ వారిని ఎవరూ పట్టించుకోలేదు. అందువల్ల ప్రజలకు పౌరుషం, బుద్ధి వుంటే కాంగ్రెస్‌ను కూకటి వేళ్లతో పెకిలించాలన్నారు ఎన్టీఆర్. 1989లో తెలుగుదేశం ఓడలేదు; కాంగ్రెస్ వాళ్లు మోసం చేసి గెలిచారు. తెలుగుదేశాన్ని ఎవ్వరూ దెబ్బ కొట్టలేరని చెప్పుకొన్నాడు. అయిదేళ్ల పాలనలో ముగ్గురు ముఖ్యమంత్రుల్ని ఢిల్లీ నుంచి దిగుమతి చేసి కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని దిగజార్చింది. కోట్లాది రూపాయల కుంభకోణాలకు పాల్పడటానికి వాళ్లబ్బసొమ్మా అంటూ, అమాయకత్వంతో చూస్తూ వూరుకో కూడదని ప్రజలను కోరారాయన. తెలుగువాడైన ప్రధాని రాష్ట్రానికి ఒక్క ప్రాజెక్టునూ అనుమతించకుండా తెలుగు జాతికి అన్యాయం చేశాడు. 'కండలరిగి గుండెలవిసిన బడుగు రైతన్నకు కాంగ్రెస్ పాలనలో ఘోర అన్యాయం' జరిగిందన్నారు.

లక్ష్మీపార్వతి తన ఉపన్యాసంలో తిక్కన పుట్టిన ఈ నేలకు ముందు ప్రణామా లర్పిస్తున్నానన్నారు. ఎన్టీఆర్ చేయి కదిలిస్తే ఆవేశం, చిరునవ్వు చిందిస్తే ఆహ్లాదం; గర్జిస్తే బొబ్బిలిపులి, రంకె వేస్తే కొండవీటి సింహం - ఆంధ్రుల గౌరవం, పౌరుషం ప్రపంచానికి చాటిన అరుదైన వ్యక్తిగా కీర్తించారు. నందమూరి అర్జునుడు అజ్ఞాతవాసం వీడి ప్రజల ముందుకు వచ్చాడు. ఎన్నికల కురుక్షేత్రంలో పాండవ పక్షమైన తెలుగుదేశాన్ని గెలిపించి కౌరవ పక్షమైన కాంగ్రెస్ వాళ్లను ఓడించాలన్నారు. పిల్లి ప్రసవిస్తే ఢిల్లీకి పరుగెత్తే ముఖ్యమంత్రులు మనకవసరం లేదు. ఎన్టీఆర్ వల్లే ఆంధ్ర ప్రజల్లో రాజకీయ చైతన్యమొచ్చినట్లు చెప్పారామె. కాంగ్రెస్ వాళ్లు అవినీతి పరులంటూ రెండు పిట్ట కథలు చెప్పి లక్ష్మీపార్వతి తమ పూర్వ హరికథా ప్రావీణ్యాన్ని చాటుకొంది. కాని ఆ కథల్లో ఒక కథ తెలుగుదేశం కూడా టిక్కెట్లు అమ్ముకున్న కథను పోలివుందన్న సంగతి మర్చిందామె! ఎన్టీఆర్ చైతన్య రథంపై కోవూరు అభ్యర్థి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి కూడా వుండినాడు. సరియైన ప్రచారం లేకపోవడం, శేషన్ భయంతో సభలు సాదాసీదాగా నిర్వహించాలన్న రమేష్‌రెడ్డి ఆలోచన ప్రచారార్భాటంలో వెనక్కు నెట్టింది.









## స్మృతి

## దొడ్ల నారప రెడ్డిగారు

(ప్రముఖ మైకామైనర్-గూడూరు-నెల్లూరు జిల్లా)

ప్రశాంతంగా ప్రకృతి ఒడిలోకేగి **1-12-1994** తేదికి నాలుగు వసంతాలు కావస్తున్నది. మాన్యులైన వారి మమతలకు జ్ఞాపక చిహ్నాలైన మేము అనునిత్యం వారిని స్మరించుకుంటూ.....

దొడ్ల సరోజనమ్మ-భార్య
డాక్టర్ ఎస్. ఉషాకిరణ్
శ్రీమతి ఎమ్. శోభారాణి-కుమార్తెలు

దొడ్ల సుకుమార్‌రెడ్డి-కుమారుడు
డాక్టర్ ఎస్.ఆర్.సాయికుమార్‌రెడ్డి,
ఎం.రవీంద్రనాథ్‌రెడ్డి-అల్లుళ్లు

మరియు మనుమలు, మనుమరాండ్రు

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press, OFFSET Printing at Nayagara Paper Products (India) Ltd.,